తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్

బుధవారం
2 ఏప్రిల్ 2025

పేజీలు : 08




Follow :

# సన్నబియ్యం పంపిణీ చరిత్రాత్మకం

## సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ

సన్న బియ్యం పంపిణీ పట్ల హర్షం వ్యక్తం చేస్తున్న మహిళలు

అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలి

ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ సుజాత







# హెచ్‌సీయూలో అర్ధరాత్రి ప్రకృతి విధ్వంసం

## హెచ్‌సియులో అర్ధరాత్రి ప్రకృతి విధ్వంసం

- విద్యార్థుల నిరసనకు సంఘీభావాన్ని ప్రకటించిన వామపక్ష నేతల అరెస్టు, బిజెపి నేతల గృహ నిర్బంధం
- అవసరమైతే ప్రాణాలు అర్పించిన హెచ్‌సీయూను కాపాడుకుంటాం
- విద్యార్థి సంఘాల స్పష్టీకరణ

మెయిన్‌లో..

### పశుపక్షాదుల భీకర హాహాకారాలు

శేరిలింగంపల్లి, ఏప్రిల్ 01 (జనంసాక్షి) :
హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ... విద్యారంగంగా ఎంతయితే పేరును ఘడించిందో... ప్రస్తుతం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ సర్కారు వ్యవహరిస్తున్న తీరు జాతీయ స్థాయిలోనే అత్యంత వివాదాస్పద సంఘటనగా అంతకుమించిన పేరును అంతర్జాతీయ స్థాయిలో మూటగట్టుకోవడం ఈ యూనివర్సిటీకే చెల్లింది. వేలాదిమంది విద్యావంతులు, మేధావులు, ఆర్థికవేత్తలు, శాస్త్ర సాంకేతిక నిపుణులను తీర్చిదిద్దిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ నేడు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ నియంతృత్వ పోకడలతో ఓవైపు గత వైభవాన్ని కోల్పోతుండగా మరోవైపు కాంగ్రెస్ పార్టీ అంటేనే జాతీయస్థాయిలో చీదరించుకునే స్థాయికి దిగజారి పోతుందని విశ్లేషకులు ఘోషిస్తున్నారు. దేశ భవిష్యత్తు తరగతి నాలుగోడలమధ్య నిర్మితమవుతుందని ఆనాడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చెప్పిన విషయాన్ని పూర్తిగా విస్మరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం భారతదేశ కీర్తి పతాకాన్ని ప్రపంచ పటంపై ఇనుమడింపజేసిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వినాశనానికి పూనుకోవడం దుర్మార్గమని రాజకీయ విపక్షాలు దుమ్మెత్తి పోస్తున్నాయి.




## రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షునికి సన్మానం

**రాజేంద్రనగర్, ఏప్రిల్ 1 (జనం సాక్షి) :** బీజేపీ రంగా రెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షునిగా ఎన్నికైన శ్రీనివాస్ రెడ్డి ని రాజేంద్రనగర్ పార్టీ కార్యాలయంలో మంగళవారం రంగా రెడ్డి జిల్లా రూరల్ ప్రధాన కార్యదర్శి వై. శ్రీధర్ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమ లో రంగా రెడ్డి జిల్లా రూరల్ మాజీ అధ్యక్షులు బొక్క నర్సింహా రెడ్డి, రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షులు జి. బాబురావు సీనియర్ నాయకులూ యాదగిరి, వై.గోపాల్ పాల్గొన్నారు.

# సన్నబియ్యం పంపిణీ షురూ..

*ధనిక, పేద అనే తేడా లేకుండా మెజార్టీ ప్రజలు సన్నబియ్యం తింటున్నారు. దీంతో రేషన్ దుకాణాల్లో కూడా సన్న బియ్యం పంపిణీ చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సన్నబియ్యం పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. మంగళవారం ఉమ్మడి జిల్లాలోని అన్ని రేషన్ షాపుల్లో ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీల నేతలు సన్నబియ్యం పంపిణీని ప్రారంభించారు. తొలిసారి సన్న బియ్యం పంపిణీ చేయడంతో పల్లెలు.. పట్టణాల్లో పండగ వాతావరణం నెలకొంది. కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ.. పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పాలన సాగిస్తుందన్నారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా ప్రభుత్వం ముందుగానే సన్నిబియ్యాన్ని రేషన్ షాపులకు తరలించిందన్నారు. సన్నబియ్యం తీసుకున్న లబ్దిదారులు ఎంతో ఆనందంగా ఉందని తెలపడం జరిగిందని.. ప్రతి పేదవాడు కడుపునించా అన్నం తినాలనే ఉద్దేశ్యంతోనే సీఎం రేవంత్ రెడ్డి పథకానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు.*

### పేద ప్రజల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం

ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించడమే ప్రజాప్రభుత్వం

కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాల శేఖర్ రెడ్డి



ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 01 (జనంసాక్షి) :

ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడు గ్రామంలో సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాల శేఖర్ రెడ్డి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ ➤ మిగతా 2లో..



మెయిన్‌లో..

## బిసిల మహా ధర్నాను విజయవంతం చేయాలి

మంత్రి, టిపిసిసితో కలిసి ఢిల్లీ బయలుదేరిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

## ప్రజల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రం ఏర్పాటు

శివాజీ శాఖ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం



3

# సన్న బియ్యం పేదలకు వరం

### ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**కేశంపేట్, ఏప్రిల్ 01( జనం సాక్షి)**
రాష్ట్ర ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా లబ్ధిదారులకు ఉచితంగా అందజేస్తున్న నాణ్య మైన సన్న బియ్యం నిరుపేద ప్రజలకు వరమని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మండల కేంద్రంలో రేషన్ షాప్‌లో లబ్ధిదారులకు సన్న బియ్యాన్ని అధికారులు, నేతలతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భారత్ జోడోయాత్రలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేషన్ షాపుల్లో సన్నబియాన్ని ఇచ్చే పథకానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఈ పథకం దేశానికే ఆదర్శమన్నారు. గత పది సంవత్సరాల కాలంలో రేషన్ బియ్యం పూర్తిగా దుర్వినియోగం అయిందన్నారు. సన్న బియ్యం అందించడం ద్వారా పేద ప్రజలకు ప్రతినెల 2 వేల రూపాయల లబ్ధి జరుగుతుందన్నారు. ప్రభుత్వం నిరుపేదల సంక్షేమం కోసం పాటు పడుతుందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను నిర్మించడమే లక్ష్యంగా పెట్టుకుంది అన్నారు. రేషన్ డీలర్లు లబ్ధిదారులకు తూనికలలో మోసాలకు పాల్పడకుండా నాణ్యమైన బియ్యాన్ని అందించాలన్నారు. సివిల్ సప్లై అధికారులు ఎప్పటిక ప్పుడు రేషన్ షాపులల్లో తనిఖీలు నిర్వహించా లని ఆదేశించారు. అనంతరం మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షురాలు గంప శ్రావణి శ్యాంసుందర్ ఆధ్వర్యంలో రేషన్ డీలర్లు ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి, తహసిల్దార్ ఆజాం అలీ, ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పట్లూరి జగదీశ్వర్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గూడ వీరేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వై. యాదయ్య యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు టి. కరుణాకర్, భాస్కర్ గౌడ్, నాయకులు బీస కరుణాకర్ రెడ్డి, పల్లె ఆనంద్ కుమార్, లంకాల సురేష్ రెడ్డి, యెన్నం శ్రీధర్ రెడ్డి, వై.గిరి యాదవ్, రాంరెడ్డి, తైద పర్వతాలు, కోడూరు రాములు ఎస్. రూప్లా నాయక్, రమేష్, రావుల పెంటయ్య, టి. సుదర్శన్, తుమ్మల గోపాల్, బండెల రాజేందర్ రెడ్డి, తలసాని పవన్ కుమార్ రెడ్డి, రాఘవేందర్ రావ్, వి. కిషన్ నాయక్ అయిలాపురం హరీశ్వర్ రెడ్డి, గుండె గళ్ళ అంజయ్య, నాగిళ్ల భాస్కర్, ఎదిరే నాగేశ్వర్, పిప్పళ్ళ వెంకటేష్, వి. మనోహర్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, అమేర్, రాఘవేందర్, భీమయ్య, సురేష్, రంగు శంకర్, ప్రకాష్ చారి, నరసింహ, మల్లేష్, ముత్యాలు, అజహార్, జంగయ్య, యాకూబ్ పాల్గొన్నారు.

# పేదోడి కంచంలో సన్న బువ్వ రేవంత్ రెడ్డి కృషి

- కాంగ్రెస్ ప్రభుత్వానికే సాధ్యం
- మాజీ ఎంపీపీ ఒగ్గు మల్లయ్య యాదవ్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి పులిగారిబాబు



**మోమిన్ పేట ఏప్రిల్ 01( జనం సాక్షి) :**
పేదోడి కంచంలో సన్న బువ్వపెట్టి కడుపు నింపడం కోసం రేవంత్ రెడ్డి సర్కార్ సన్న బియ్యం పథకం తీసుకొచ్చింది మాజీ ఎంపీపీ ఒగ్గు మల్లయ్య యాదవ్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పులిగారి బాబు పేర్కొన్నారు మంగళవారం మండల పరిధిలోని మోరంగపల్లి గ్రామంలో రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పేదోడి కంచంలో సన్న బువ్వ ఇప్పటివరకు అన్ని ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపిస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వంలో గొప్ప నిర్ణయం తీసుకున్నారు సన్న బియ్యం పథకం చారిత్రాత్మకం ఇది శాశ్వతంగా కూడా ఉంటుందని మరియు సన్న బియ్యం పథకం పేదోడి కడుపు నింపడం కోసం ఎన్ని కోట్లు అయినా సరే ఈ యొక్క పథకాన్ని కొనసాగిస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలపడం తెలంగాణ రాష్ట్ర ప్రజలు మహిళలు అందరూ రేవంత్ రెడ్డి కి శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు అభినందనలు తెలిపారు కాంగ్రెస్ హస్తం పార్టీ అంటేనే ప్రజల పార్టీ అని ప్రజా సమస్యల పరిష్కరించే పార్టీ అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి మాణయ్య మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి మల్లారెడ్డి రేషన్ డీలర్ వెంకటయ్య బిజీ మల్లయ్య పిచ్చయ్య నర్సింలు శ్రీనివాస్ రెడ్డి రాములు పెంటయ్య నరసింహులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గ్రామ ప్రజలు కార్యక్రమంలో పాల్గొన్నారు

## సన్నబియ్యం పంపిణీ షురూ..

కార్యక్రమంలో భాగంగా గౌరవ ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం ఉదయం ఎలిమినేడు గ్రామంలో రేషన్ షాపు వద్ద రేషన్ కార్డు లబ్ధిదారులకు ప్రజా ప్రభుత్వం అందించిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాల శేఖర్ రెడ్డి ప్రారంభించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గర్వించదగ్గ విషయం అన్నారు. పేద ప్రజలు గుండె చప్పుడు మన ప్రజా ప్రభుత్వం అన్నారు. ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే మన ప్రభుత్వ ఉద్దేశం అని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పిట్టల యాదగిరి, కొట్టంల శ్రీశైలం, హనుమంతు రవీందర్, జంగయ్య, భాషా, గోపాల్, బీరప్ప, స్వామి, కరుణాకర్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు సన్న బియ్యం పంపిణీ

### ప్రారంభించిన జిల్లా గ్రంథాలయ చైర్మన్



**బొంరాస్ పేట,ఏప్రిల్ 1(జనం సాక్షి):** మండల పరిధిలోని సాలిండాపూర్ గ్రామంలోని రేషన్ షాపులో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సన్నబియ్యం కార్యక్రమాన్ని మంగళవారం వికారాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం పేద ప్రజలకు బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో శ్రీమంతులు తినే సన్నబియ్యం ప్రతి పేదవాడు తినాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దొడ్డు బియ్యం బదులు సన్న బియ్యం పంపిణీ ప్రారంభించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పథకం పంపిణీ ప్రారంభం

**మర్పల్లి ఏప్రిల్ 01 (జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యాన్ని అందిస్తామని ఇచ్చిన హామీ నిలబెట్టుకు న్నారని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ లడ్డు, నాగేష్, రామేశ్వర్, నర్సిం లు యాదవ్‌లు అన్నారు. మంగళవారం మర్పల్లి మండల కేంద్రంలోని రేషన్ దుకా ణంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదల సంక్షేమం పథకాల కొరకు పెద్దపీట వేస్తుందని, ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేరుచుకుంటూ వస్తుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో సర్వేష్, శ్రీనివాస్, గణేష్, రాఘవేందర్ పాల్గొన్నారు.

## అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీ ఎన్నిక

కేశంపేట్, ఏప్రిల్ 1 (జనం సాక్షి ) : మండల పరిధిలోని కొత్తపేట గ్రామ అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యువజన సంఘం గ్రామ కమిటీ అధ్యక్షుడిగా ఎన్. హరీష్, ఉపాధ్యక్షులుగా డి. పవన్ కళ్యాణ్, ప్రధాన కార్యదర్శిగా ఎన్. నాగార్జున, కోశాధికారిగా కె. రాజు, కార్యదర్శిగా ఎన్. శ్రావణ్, సాంస్కృతిక కార్యదర్శిగా జి. లక్ష్మయ్య, గేమ్స్ కార్యదర్శిగా డి. విజయ్, ఆఫీస్ కార్యదర్శిగా కె. రాము, సలహాదారులుగా కె. సాయిలు, ఎన్. జంగయ్య, డి. భాస్కర్, జి. అంజయ్య, ఎన్. దైవం, ఎన్. కుమార్, కె. కృష్ణ, ఎన్. శ్రీను, డి. నరేష్, కె. అంజయ్య, డి. గణేష్, ఎన్. శ్రీను లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సంఘం నూతన అధ్యక్షుడు హరీష్ మాట్లాడుతూ సంఘ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని అన్నారు.

## గడ్డమల్లయ్య గూడ గ్రామంలో సన్నబియ్యం పంపిణీ ప్రారంభం

### గడ్డ మల్లయ్య గూడ మాజీ సర్పంచ్ గుండ్లపల్లి సురేందర్ రెడ్డి



**యాచారం, ఏప్రిల్ 1 (జనం సాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా “గౌరవ ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి గారి ఆదేశాల మేరకు మంగళవారం ఉదయం గడ్డమల్లయ్య గూడ గ్రామంలో రేషన్ షాప్ వద్ద రేషన్ కార్డు లబ్ధిదారులకు ప్రజా ప్రభుత్వం అందించిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ సురేందర్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా ఈ కార్యక్రమాన్ని గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారు ప్రవేశపెట్టడం గర్వించదగ్గ విషయమన్నారు. పేద ప్రజలు గుండె చప్పుడు మన ప్రజా ప్రభుత్వం అన్నారు. ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందిచడమే మన ప్రభుత్వం ఉద్దేశం అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు , మాజీ సర్పంచ్ గుండ్లపల్లి సురేందర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు ఎక్కే శర్మంద, ఇందిరమ్మ కమిటీ మెంబర్ అవ బీరప్ప, మాజీ ఉప సర్పచ్ యార అశోక్, అర్ల జంగయ్య మరియు గ్రామ పెద్దలు..మహిళలు..యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ

- సన్న బియ్యం పంపిణీ పట్ల హర్షం వ్యక్తం చేస్తున్న మహిళలు
- అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలి
- ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ సుజాత



**మల్కాజిగిరి,ఏప్రిల్ 1(జనంసాక్షి) :**
గత ప్రభుత్వం చేసిన అప్పులకు మిత్తి కట్టుకుంటూ...ఒక్కొక్కటిగా ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ సుజాత పేర్కొన్నారు. గౌతమ్ నగర్ లో డివిజన్లోని మల్లికార్జున్ నగర్ రేషన్ షాపులో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పండగ పూట శ్రీమంతులే కాదు పేదలు కూడా ప్రతిరోజు సన్న బియ్యం తినాలన్నది ప్రజా ప్రభుత్వ ఆకాంక్ష అని అన్నారు,ఆహార భద్రత చట్టం తీసుకువచ్చి, రేషన్ షాపులు ప్రారంభించిన ఘనత కాంగ్రెస్ పార్టీదనీ, దేశంలోనే పేదలకు సన్న బియ్యం ఇస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదనీ అన్నారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 10 లక్షల ఆరోగ్యశ్రీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 లకే గ్యాస్ సిలిండర్, 2 లక్షల రుణమాఫీ, వరి ధాన్యానికి 500 రూపాయల బోనస్ పథకాలను ఇప్పటికే ప్రారంభించి అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదని పేర్కొన్నారు.దేశ చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో రైతులకు ఏక కాలంలో 21 వేల కోట్లతో 25 లక్షల మంది రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని దోచుకొని అప్పులు చేసి కాంగ్రెస్ పార్టీకి చిప్ప చేతికిచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలోనే చిత్తశుద్ధితో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ 58000 వేల ఉద్యోగాలు,అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు ఇచ్చే విధంగా కృషి చేస్తున్నారని అన్నారు, ఎవరికైనా అర్హత ఉండి ప్రభుత్వ పథకాలు అందని వారు, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల కోసం అప్లికేషన్ లు పెట్టుకోవచ్చు, సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ గా కొనసాగుతుందని ఈ అవకాశాన్ని అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్ యాదవ్, బీ కే శ్రీనివాస, సిరిగిరి రాజు, ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రం ఏర్పాటు



**తలకొండపల్లి ఏప్రిల్ 01(జనంసాక్షి):** ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రం దోహదపడుతుందని గట్టు ఇప్పలపల్లి శివాజీ శాఖ సభ్యులు తెలిపారు. మంగళవారం తలకొండపల్లి మండల పరిధిలోని గట్టు ఇప్పలపల్లి గ్రామంలో శివాజీ శాఖ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి గ్రామ పెద్దలతో కలిసి ప్రారంభించారు. చలివేంద్రంలో మంగళవారం దాత మాంచన మాణిక్యం, కుటుంబ సభ్యులు మజ్జిగను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి శివాజీ శాఖ కార్యవాహ మాట్లాడుతూ..వేసవిలో ఎండల తీవ్రత అధికంగా ఉందని,గ్రామ ప్రజలతోపాటు పలు అవసరాల నిమిత్తం ఇతర గ్రామాల నుంచి వచ్చే ప్రయాణికులు, ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు,గ్రామ యువకులు, శివాజీ పరివార్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.




# ప్రతి పేదోడి ఆకలి తీర్చడం మా ప్రభుత్వ ధ్యేయం

**దేశ చరిత్రలోనే చిరస్థాయిగా నిలిచిపోయే సన్నబియ్యం పథకం**

**ఏఎంసీ చైర్మన్ చైర్మన్ యాటగీతా నరసింహ్మా**

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరు ప్రభాకర్ రెడ్డి**

**తలకొండపల్లి ఏప్రిల్01(జనంసాక్షి):** రాష్ట్రంలో నిరుపేదలకు ప్రతి ఒక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేయడం దేశ చరిత్రలో తెలంగాణ రాష్ట్రం నిలిచిపోతుందని మండల పార్టీ అధ్యక్షులు డోకూరు ప్రభాకర్ రెడ్డి ఏఎంసీ చైర్మన్ యాట గీత నరసింహ అన్నారు.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరు ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సన్నబియ్యం పథకం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఎంసీ చైర్మన్ యాటగీతా నరసింహ్మా హాజరై నాయకులతో కలిసి చౌక ధర దుకాణంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా యాట గీత నరసింహ్మా మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చరిత్రలోనే సన్న బియ్యం పంపిణీ పథకం శాశ్వతంగా నిలిచిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ అజీమ్,డిసిసి కార్యదర్శి రవీందర్ యాదవ్,బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి డిగ్రీ కృష్ణ,అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ జర్నల్ సెక్రెటరీ కాటిక నరేష్,డీలర్ జగతయ్య గుప్తా,టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు



రామ్మోహన్ రెడ్డి, ఆవాంచ నరసింహారెడ్డి, పుట్ట పాండు, కుమ్మరి ఆంజనేయులు, తుమ్మ నరసింహ, మీసేవ మల్లేష్, పోతుగంటి గణేష్, బొల్లా యాదగిరి,మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రాజేందర్ నాయక్, జూలపల్లి శ్రీను,పెరుమండ్ల సురేష్, వెంకటేష్, పురుషోత్తం, సురేష్, గణేష్, మైసయ్య, శ్రీకాంత్, మల్లేష్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో ప్రతి పేదింటికి సన్న బియ్యం

**ఆకుతోటపల్లి,లో సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిన**

**ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ యాటగీత నర్సింహ్మా**

**కడ్తాల్,ఆమనగల్ ఏప్రిల్01(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి పేదవారి ఇంటికి సన్న బియ్యం చేరుతాయని ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆట గీత నరసింహ్మా అన్నారు.మంగళవారం ఆమనగల్ మండల పరిధిలోని ఆకుతోటపల్లి గ్రామంలోని చౌక ధర పంపిణీ దుకాణాల్లో నాయకులతో కలిసి ఏఎంసీ చైర్మన్ యాట గీతా నరసింహ్మా సన్న బియ్యాన్ని లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం పేదలకు సన్నబియ్యాన్ని అట్ట ఆసంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీ కోసం చిత్తశుద్ధితో వ్యవహరిస్తున్నారని,ఇచ్చిన ప్రతి హామీని దశలవారీగా తప్పకుండా నెరవేరుస్తాడని అన్నారు. ప్రతిపక్షాలు అధికారం కోల్పోయి నోటికి ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని వారి మాటలను నమ్మితే ప్రజలు మోసపోతారని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన 16 నెలలకే ప్రజా రంజక



పరిపాలన కొనసాగిస్తూ ప్రజల మనస్సులను కాంగ్రెస్ ప్రభుత్వం గెలుచుకుందన్నారు.ఈ కార్యక్రమంలో డిసిసి నాయకులు గూడూరు శ్రీనివాస్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి శ్రీపతి శ్రీనివాస్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగన్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహా,కృష్ణా నాయక్,గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులు షఫీ, బుచ్చయ్య, జయమ్మ, గ్రామ సెక్రటరీ వినోద్,మండల గిర్దవార్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఖాజం, అశ్రఫ్, సమీర్, రామస్వామి, మహిళలు పాల్గొన్నారు.

# ఘనంగా జననేత జన్మదిన వేడుకలు

**శతాబ్ది టౌన్షిప్ అధినేత,కాంగ్రెస్ నాయకులు కాసు శ్రీనివాస్ రెడ్డి**



**తలకొండపల్లి ఏప్రిల్ 01(జనంసాక్షి):** సామాజిక సంఘ సేవకులు కాంగ్రెస్ నాయకులు శతాబ్ది టౌన్షిప్ అధినేత కాసు శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకుల సమక్షంలో ఘనంగా జరుపుకున్నారు.మంగళవారం హైదరాబాద్,లోని వారి సగృహంలో కాంగ్రెస్ నాయకులు అభిమానులు ప్రత్యేకంగా తయారు చేయించిన కేకును కట్ చేయించి,కేకును తినిపించి పూలమాల శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ..మంచి మనసున్న నాయకుడు శ్రీనివాస్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించి ప్రజలకు మరింత ఉన్నతమైన సేవలను అందించాలని కోరారు.తన జన్మదినాన్ని ఘనంగా జరిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవునిపడకల్ మాజీ సర్పంచ్ కడమోని శ్రీశైలం,ఆమన్ గల్ మార్కెట్ చైర్మన్ యాట గీత నర్సింహా,కడ్తాల్ మాజీ ఎంపీటీసీ గూడూరు శ్రీనివాస్ రెడ్డి, ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్యాంసుందర్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు అంబటి బిక్షపతి,రాజమోని కుమార్,రఘు యాదవ్,ఎండి రబ్బాని,తదితరులు పాల్గొన్నారు.

# బైకు అదుపు తప్పి చెట్టును ఢీకొని వ్యక్తి మృతి



**చేవెళ్ల, ఏప్రిల్ 01 (జనంసాక్షి)** చేవెళ్ల నుండి చందిప్ప దేవాలయానికి వెళ్తుండగా మార్గమధ్యలో బైకు అదుపు తప్పి చెట్టును ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం...చేవెళ్ల పట్టణానికి చెందిన ఎరుకల సాయి కుమార్ (38) భార్య దివ్య (35) చెల్లెలు దీపిక లతో కలిసి మధ్యాహ్నం 12 గంటలకు నం టిఎస్07ఎఫ్ సి3275 బైక్ పై శంకర్పల్లిలోని చందిప్పా దేవాలయానికి వెళ్తుండగా మార్గమధ్యలో బండారి శ్రీనివాస్ కాలేజ్ దగ్గర బైక్ నడుపుతున్న సాయికుమార్ అతివేగంగా ఆజాగ్రత్తగా నడపడంతో రోడ్డు పక్కన గల చెట్టుకు బైక్ ఢీకొని వారు కిందపడడంతో సాయి కుమార్ కు తలకు శరీర భాగాలకు తీవ్ర గాయాలతో మరియు భార్య దివ్యకు, అతని చెల్లెలికి స్వల్ప గాయాలు అయ్యాయని పోలీసులు తెలిపారు. వారిని చేవెళ్లలోని పట్నం మహేందర్ రెడ్డి వైద్య కళాశాలకు తీసుకు వెళ్ళగా అక్కడ సాయికుమార్ చికిత్స పొందుతూ మరణించినట్టు వైద్యులు తెలిపారు. చేవెళ్ల పోలీసు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపినారు.

# బాధ్యతలు చేపట్టిన చేవెళ్ల బార్ అసోసియేషన్ నూతన కమిటీ



**చేవెళ్ల, ఏప్రిల్ 01 (జనంసాక్షి)** నూతనంగా ఎన్నికైన చేవెళ్ల కోర్ట్ బార్ అసోసియేషన్ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులతోపాటు మిగతా అన్ని విభాగాల్లో పదవులకు ఎన్నికైన వారు మంగళవారం బార్ అసోసియేషన్ హాల్లో బాధ్యతలను స్వీకరించారు. చేవెళ్ల బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షునిగా శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గా మహేష్ గౌడ్, ఉపాధ్యక్షులుగా కృష్ణ, నర్సింలు, జాయింట్ సెక్రటరీగా యాదగిరి గౌడ్, ట్రెజరర్ గా రవీందర్ రెడ్డి, లైబ్రేరియన్ గా మల్లేశం, స్పోర్ట్స్ మరియు కల్చరల్ సెక్రటరీగా ప్రభాకర్ రెడ్డి, లేడీ రిపాసెంటివ్ గా గీతా వనజాక్షి, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా యాదయ్య, ప్రదీప్ రెడ్డి, ప్రకాశం, శివరాజ్ గౌడ్, రవీందర్ లకు ఎలక్షన్ అధికారులు రవిశంకర్ గౌడ్, పాండురంగారెడ్డి బాధ్యతలు అప్పగించారు.

## సన్న బియ్యం పథకం పేద ప్రజలకు వరం

### మల్లారపు లక్ష్మీ నారాయణ గౌడ్



**కీసర, ఏప్రిల్ 01(జనం సాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్య మంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా పేదల సంక్షేమం కొరకు అమలు చేసిన సన్నబియ్యం పంపిణి పథకాన్ని మంగళవారం రోజున దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని చీర్యాల లో కీసర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోలా కృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంపిపి భర్త మల్లారపు లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ పేదవారికి పట్టెడన్నం పెట్టాలన్న ఆలోచనతో సన్నబియ్యం పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారని అన్నారు. పేదవారి గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయే పథకం,పేదలు దొడ్డు బియ్యం తినలేరు.పీడీఎస్ బియ్యాన్ని మిల్లర్లు,దళారులు సైక్లింగ్ చేస్తున్నారు.ఈ నేపథ్యంలోనే ప్రతి పేదవారి ఇంట ప్రతిరోజూ పండుగ జరగాలన్న ఆలోచనతో,పేద వారి కడుపు నింపాలన్న లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ ప్రారంభించడం సంతోషకరమైన విషయం అని,ఈ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో చీర్యాల మాజీ సర్పంచ్ తుంగ ధర్మేందర్, కాంగ్రెస్ నాయకులు వనందాస్ లక్ష్మీనారాయణ గౌడ్, సింగిరెడ్డి హనుమంతరెడ్డి, మల్లారపు శివ సాయి గౌడ్, గొల్ల మల్లేష్ యాదవ్, గుల్లపల్లి ప్రభాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సన్నబియ్యం పథకం ప్రారంభించిన ఎమ్మెల్యే శంకరయ్య



**జిల్లేడ్ చౌదరిగుడా (జనంసాక్షి)** : నిరుపేదల పట్ల శుతశుద్ధితో ప్రభుత్వం ముందుకు అడుగులేస్తుంది నిరుపేదలకు కడుపు నింపడానికి సన్న బియ్యం పథకం తీసుకొచ్చి మంగళవారం నాడు రేషన్ షాపులో ప్రారంభించింది ఇందులో భాగంగానే షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ జిల్లెడు చౌదరి గూడ మండల కేంద్రంలో ఆరవ రేషన్ షాపులో సన్న బియ్యం పథకం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చలివేంద్రం పల్లి రాజు, మార్కెట్ డైరెక్టర్ వెంకట నరసింహా రెడ్డి మాజీ ఎంపీటీసీలు రజిత, సత్యం రెడ్డి, శేఖర్, ఇజాజ్, బస్వరాజ్ గౌడ్, మాజీ సర్పంచ్‌లు, తాసిల్దార్ జగదీశ్వర్, రెవెన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కుమార్, భాస్కర్, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## ఏడుకొండలు ఆధ్వర్యంలో అమ్మ చలివేంద్రం



**జిల్లెడు చౌదరిగూడెం (జనంసాక్షి)** : జిల్లేడు చౌదరి గూడెం మండల కేంద్రంలో దాహం తీర్చేందుకు ఏడుకొండలు ముందుకు వచ్చారు. ఎండల తీవ్రత ఎక్కువ కావడంతో నీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అది చూసి చలివేంద్రం తన తల్లి జ్ఞాపకార్థంతో ఏర్పాటు చేయడం జరిగిందని ఏడుకొండలు పేర్కొన్నారు. త్రాగే నీరు, మజ్జిగ, అంబలితో ప్రజలకు దాహం తీరుస్తున్నానని తెలిపారు.చలివేంద్రం ప్రారంభానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రం పల్లి రాజు, ఎస్సై విజయ్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడుఆపేజ్ స్థానికులు హాజరయ్యారు. ఎస్సై విజయ్ ఏడుకొండల పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఎండలు తీవ్రరూపం దాల్చడంతో బాటసారులు దాహం కోసం చాలా ఇబ్బందులు పడుతుంటారు అలాంటి వారి కోసం వేల రూపాయలు ఖర్చుపెట్టి దాహం తీర్చడానికి ఏడుకొండలు ముందుకు రావడం చాలా బాగుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ వెంకట నరసింహారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు టిఆర్ఎస్ పార్టీ నాయకులు స్థానికులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ పేదలకు వరం



**ఉప్పల్ ఏప్రిల్ 1 (జనంసాక్షి)** : రాష్ట్రంలో సన్న బియ్యం పథకం అమలు పేదలకు వరమని ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి , ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.సీఎం రేవంత్ రెడ్డి గారి చొరవతోనే రాష్ట్రంలో పేదలకు సన్న బియ్యం పథకం అమలు జరిగిందన్నారు.ఉప్పల్ నియోజకవర్గం వ్యాప్తంగా సన్న బియ్యం పథకం కింద లబ్ధిదారులకు ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున బియ్యం పంపిణీ కార్యక్రమం మంగళవారం పరమేశ్వర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా ఉప్పల్ భారత్ నగర్ లో మాల్ మైసమ్మ దేవాలయం దగ్గర బియ్యం పంపిణీ కార్యక్రమంలో ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి ,ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియమ్మ, రాహుల్ గాంధీ ఆలోచనలతో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ రంగాలలో సువర్ణ పాలనను సీఎం రేవంత్ రెడ్డి గారు అందిస్తున్నారని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.పేదలు కూడా సంపన్నులతో సమానంగా సన్న బియ్యం తినే విధంగా సన్న బియ్యంను అందించాలనే గొప్ప ఆలోచన సీఎం రేవంత్ రెడ్డి చేసి ఉగాది పర్వదినాన పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు బాకారం లక్ష్మణ్ గారు ,లింగంపల్లి రామకృష్ణ ,బజార్ జగన్నాథ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## పేదవారి ఇంటికి సన్న బియ్యం

### గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ కావలి చంద్రశేఖర్

**షాబాద్, ఏప్రిల్ 01 (జనం సాక్షి):**

పేదవారికి పట్టెడన్నం పెట్టాలన్న గొప్ప సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్న బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టి తెలంగాణలో ప్రతి ఇంటికి అందేలా చూస్తున్నారని గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని హైతాబాద్ చౌక ధర దుకాణం లో సన్నబియ్యాన్ని లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలోనే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయి అని అన్నారు. సంపన్నులు తినే సన్న రకం బియ్యాన్ని ప్రతి పేద వ్యక్తి తినాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ ప్రజలకు నాణ్యమైన సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తున్నారు అని అన్నారు. దేశంలోనే తొలిసారిగా తెలంగాణ రాష్ట్రంలో తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాందే అని అన్నారు. రేషన్ డీలర్లు అక్రమాలకు పాల్పడకుండా ప్రతి పేదవారికి అందేలా చూడాలన్నారు లేనియెడల అధికారుల చర్యలు తప్పవని హితువు పలికారు. ఇచ్చిన మాట ప్రకారం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అర్హులందరికీ అందుతాయని అన్నారు. రాజీవ్ వికాస్ పథకంతో నిరుద్యోగులందరూ సంపన్నులు అవుతారని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పొన్న వెంకటరెడ్డి, మాజీ సర్పంచులు ఎండి కాజా మియా పటేల్, జనార్ధన్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ గోపాల్ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు అత్తిలి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ టేకుల చంద్రారెడ్డి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పేదలకు రేషన్ బియ్యం పంపించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే

### రాజేంద్రనగర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మాజీ మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్ ముదిరాజ్



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 1(జనంసాక్షి) :** పేద ప్రజలకు సన్న బియ్యం అందించడం చారిత్రాత్మకమని రాజేంద్రనగర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మాజీ మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్ ముదిరాజ్ అన్నారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ దుకాణంలో సన్న బియ్యం సరఫరా కార్యక్రమాన్ని మణికొండ మర్రిచెట్టు వద్ద ఉన్న రేషన్ దుకాణంలో స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచడమే ధ్యేయంగా అహర్నిశలు కృషి చేస్తున్నారని గత టీఆర్ఎస్ ప్రభుత్వ నియంతృత్వ ధోరణితో రాష్ట్రాన్ని దివాలాగా మార్చినా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనను గాడిలో పెట్టి సంక్షేమ అభివృద్ధి పథకాలను అమలు చేస్తున్నారని అందులో భాగంగానే పేద ప్రజలకు రేషన్ కార్డు పైన సన్న బియ్యం అందించడం చారిత్రాత్మక ఘట్టమని మణికొండ మర్రిచెట్టు వద్ద గల రేషన్ దుకాణంలో ఆయన పేదలకు సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు రామకృష్ణారెడ్డి, లక్ష్మీనారాయణ, పురుషోత్తం, మణికొండ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ ఇతర నాయకులు ముత్యాలు, బి రాజు, కిరణ్ కుమార్, బి శ్రీరాములు, రవికాంత్ రెడ్డి ,రాజేందర్ గౌడ్, ప్రవీణ్ కుమార్, మహేష్ రెడ్డి, ఇందిర రామ్ రెడ్డి, శివానంద రెడ్డి, శ్రీనివాస్ చారి, శ్రవణ్ కుమార్, సావిత్రి, గంగాధర్ పాల్గొన్నారు.



**గండిపేట మండలం ఖానాపూర్ గ్రామంలో..**

మాజీ సర్పంచ్ స్థానిక కాంగ్రెస్ నాయకుడు రామేశ్వరం నరసింహ ఆధ్వర్యంలో రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పథకం ద్వారా గ్రామస్తులకు సన్న బియ్యం అందించారు.